# వాయిస్ టుడే

పేజీలు 4

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

ఖైరతాబాద్ మహాగణపతికి
సీఎం రేవంత్‌రెడ్డి తొలి పూజలు..
దర్శనానికి పోటెత్తిన భక్తులు

4లో

మున్నేరుకు పెరుగుతున్న వరద..
బయల్దేరిన డిప్యూటీ సీఎం భట్టి

ఆదివారం, 8 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ‘బండి’ రయ్ రయ్ అంటుందా..?

## పువ్వు పార్టీ లీడర్ ఎవరు..?

**4 జూలై 2023న, బండి సంజయ్ కుమార్ తెలంగాణ పార్టీ అధ్యక్ష పదవి నుండి వైదొలిగారు మరియు జూలై 21న ఆయన స్థానంలో జి. కిషన్ రెడ్డిని నియమించారు. దాని తర్వాత జూలై 30, 2023న బండి సంజయ్ కుమార్‌ను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించి, 4 ఆగస్టు 2023న ఆ పదవిని చేపట్టారు. అతను 9 జూన్ 2024న హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రిగా నియమితులయ్యారు ఇలా సాగింది బండి సంజయ్ ప్రయాణం...**

**- వాయిస్ టుడే, హైదరాబాద్**



**బండి** సంజయ్.. కార్పొరేటర్ – కేంద్ర మంత్రి వయా కరీంనగర్ . ఆయన పేరు వింటేనే బీజేపీ శ్రేణులకు ఒక ఊపు వస్తుంది. ఆయన బీజేపీ పార్టీ నీ తెలంగాణాలో చేసిన పోరాటం అంత ఇంత కాదు.. తెలంగాణా బీజేపీ అనే ఇక పార్టీ ఉంది అని ప్రజలకి పరిచయం చేసిందే బండి సంజయ్. అందుకే ప్రస్తుతం, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అయితేనే కరెక్ట్ అంటున్నారు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే తెలంగాణలో బీజేపీ ప్రతి గడపకు పరిచయం అయ్యింది. తెలంగాణలో క్షేత్రస్థాయి నుంచి సీనియర్ల వరకు సంజయ్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారు. ఒకప్పుడు బీజేపీ అంటే అదొక జాతీయ పార్టీ అనే అభిప్రాయం ఉండేది. కానీ సంజయ్ కి బాధ్యతలు ఇచ్చాక బీజేపీ కి ఓటు వేయాలి అనేలా తీర్చిదిద్దారు. కాగా ప్రస్తుతం బీఆర్ఎస్ బలహీనపడుతున్న వేళ కాంగ్రెస్ కి కళ్ళెం వేయాలంటే బీజేపీ పుంజుకోవాలని కమలం కార్యకర్తలు కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ కి కంటి మీద కునుకులేకుండా చేశారు బండి సంజయ్. కానీ అనూహ్యంగా ఆయన్ను పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడానికి ముందు, జూలైలో బండి సంజయ్ కుమార్ రాష్ట్ర బిజెపి చీఫ్ పదవి నుండి వైదొలిగారు మరియు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని నియమించారు. కరీంనగర్ నుండి ఎంపి అయిన బండిని అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెట్టారు, కానీ అతను తన పార్లమెంటరీ నియోజకవర్గంలోని కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుండి ఓడిపోయాడు. “పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించినప్పటి నుంచి బండి ముఖ్యమంత్రి కాలేదని ప్రజలకు తెలుసు కాబట్టి ఎమ్మెల్యే సీటు కోసం పోరాడి ఓడిపోవడం ఖాయమని.. ప్రచారం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు అనుకున్నారు... 2024లో జరగనున్న ఎంపీ ఎన్నికల్లో ఆయనకు ఓటు వేయండి” అని బీజేపీ సీనియర్ నేతలు అనడం.. అలానే ప్రజల నుండి కూడా మద్దతు రావడంతో ఎంపీ అయ్యారు. బండి రాష్ట్ర నాయకులలో ఎక్కువగా కోరుకునే ప్రచారకుడు మరియు దాదాపు 70 ర్యాలీలు చేసాడు – అందుకే అతనికి బిజెపి ప్రచారం చేయడానికి ఛాపర్‌ని కూడా ఇచ్చింది. అయితే, ఇప్పటి వరకు తెలియని కారణాల వల్ల, రాష్ట్రంలో బిజెపి తన ప్రచారాన్ని ఉధృతం చేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో, జూలైలో బండి స్థానంలో కిషన్ రెడ్డిని నియమించారు. గత ఏడాది రాష్ట్రంలో ఆయన చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర విజయవంతమై వచ్చే ఎన్నికలు కాంగ్రెస్‌ను ఢీకొట్టేందుకు ఇప్పుడు బండిని తిరిగి తీసుకొచ్చి రాష్ట్రంలో పార్టీ పగ్గాలు చేపట్టాలని బీజేపీలో కొందరిలో గుబులు మొదలైంది. బండి ప్రయత్నాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అప్పట్లో ప్రశంసించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 6.9 శాతం నుంచి 14 శాతానికి రెట్టింపు ఓట్లను సాధించింది. దాని అభ్యర్థులలో ఒకరైన వెంకటరమణారెడ్డి ఒక స్థానంలో కేసీఆర్ మరియు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించారు. కానీ బీజేపీ ఎక్కడ జారిపోయిందో తెలుసు. “మేము ఈ రోజు నాలుగు రాష్ట్రాలలో నాలుగు గెలిచినట్లు సంబరాలు చేసుకుంటున్నాము, కానీ ఆ ఒక్క నిర్ణయం తప్పు అయింది..” అని ఒక బీజేపీ నాయకుడు చెప్పారు.

బండి సంజయ్ అధ్యక్షుడిగా కొనసాగి ఉంటే రాష్ట్రంలో బీజేపీ మరో 20కి పైగా స్థానాల్లో గెలిచేదని ఆ పార్టీ వర్గాలే చెబుతున్నాయి. బీఆర్ఎస్ గెలుస్తుందనుకుంటే అనూహ్యంగా కాంగ్రెస్ నెగ్గింది. అందుకే బీజేపీ అధిష్ఠానానికి తప్పు తెలుసొచ్చి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి మార్పు పార్టీకి ఎంతటి నష్టం చేసిందో ఇప్పుడు అర్థమైనట్లుంది. మళ్లీ తెలంగాణ పగ్గాలు బండి సంజయ్ కే అందించేందుకు బీజేపీ హైకమాండ్ సిద్ధమైందని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం.ఒక వేళ బండి సంజయ్ బీజేపీ అధ్యక్షుడు అయితే మాత్రం అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఒక ఆట ఆడుకునే అవకాశముంది.

## కాంగ్రెస్‌తో పొత్తు కోసం ఆప్ ‘ఆశాజనకంగా’..?



**వాయిస్ టుడే, హైదరాబాద్:** హర్యానాలో అక్టోబర్ 5న ఎన్నికలు జరగనుండగా, ఎవరూ ఎవరితో పొత్తు పెట్టుకోవాలని సంప్రదింపులు జరుపుతున్నారు... దేశ రాజధానిలో సోమవారం జరిగిన పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సిఇసి) సమావేశంలో, రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం ఆప్‌తో పొత్తు పెట్టుకోవడం గురించి హర్యానా కాంగ్రెస్ నాయకులను రాహుల్ గాంధీ అడిగినట్లు సమాచారం. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోరాడేందుకు కాంగ్రెస్, ఆప్‌లు చర్చలు జరుపుతున్నాయని, పొత్తు పెట్టుకోవడానికి అన్ని అవకాశాలపై చర్చిస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత రాఘవ్ చద్దా శుక్రవారం తెలిపారు. (ఆప్)తో చర్చలను ధృవీకరించిన హర్యానా AICC ఇన్‌ఛార్జ్ దీపక్ బబారియా చేసిన ఇలాంటి వ్యాఖ్యలకు అనుగుణంగా ఈ ప్రకటన వచ్చింది. “చర్చలు జరుగుతున్నాయి. హర్యానా మరియు దేశానికి అనుకూలంగా కూటమి ఏర్పడుతుందని మేము ఆశిస్తున్నాము. సాధ్యమైన అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి” అని ఆయన చెప్పారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ సొంత బలంతో మొత్తం 90 స్థానాల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ గతంలో ప్రకటించారు. ఆప్ మరియు కాంగ్రెస్ మధ్య చర్చలు జరుగుతున్నప్పుడు, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐఎం) మరియు సమాజ్ వాదీ పార్టీ వంటి ఇతర పార్టీలు కూడా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోరాడాలని తమను సంప్రదించాయని బబారియా అంతకుముందు తెలియజేశారు. “ప్రస్తుతం మేము ఆమ్ ఆద్మీ పార్టీతో మాట్లాడుతున్నాము. ఒకట్రెండు పార్టీలు కూడా సంప్రదించాయిబీ మేము ఒకటి లేదా రెండు రోజుల్లో స్పందిస్తాము. CPI (M), సమాజ్‌వాదీ పార్టీ మమ్మల్ని సంప్రదించాయి. వారు చాలా తక్కువ సంఖ్యను ఆశిస్తున్నారు. వారు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో వారి ఉనికిని చాటుకోవడానికి, మాకు మరియు వారికి అనుకూలమైన సీటు కోసం మేము వెతుకుతున్నాము” అని బబారియా చెప్పారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు 67 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను బీజేపీ గురువారం విడుదల చేసింది. బీజేపీ జాబితా ప్రకారం ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ లాడ్వా నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. హర్యానాలో అక్టోబర్ 5న ఎన్నికలు జరగనుండగా, ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరుగుతుంది. హర్యానాలో మొత్తం 90 శాసన సభలు ఉన్నాయి. హర్యానాలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు 31 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ శుక్రవారం విడుదల చేసింది. బజరంగ్ పునియాతో కలిసి పార్టీలో చేరిన కొన్ని గంటల తర్వాత జులనా స్థానం నుంచి రెజ్లర్ వినేష్ ఫోగట్‌ను పార్టీ పోటీకి దింపింది. గర్హి సంప్లా-కిలోయ్ స్థానం నుంచి హర్యానా మాజీ సీఎం భూపిందర్ సింగ్ హుడాను కూడా పార్టీ పోటీకి దింపింది. సురేందర్ పన్వార్‌కు సోనిపట్ నుంచి, జగ్‌బీర్ సింగ్ మాలిక్‌కు గోహానా నుంచి, భరత్ భూషణ్ బత్రాకు రోహ్‌తక్ నుంచి టికెట్ ఇచ్చారు. ఏదైనా బలహీనతలను ఉపయోగించుకోవాలని ఉవ్విళ్లూరుతున్న ప్రతిపక్షాల నుంచి బీజేపీకి గణనీయమైన సవాలు ఎదురవుతోంది.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

**కూకట్‌పల్లి: సెప్టెంబర్ 7(వాయిస్ టుడే):** తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా శని వారం గోపిశెట్టి నిరంజన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డిని హృదయపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## కూకట్ పల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు వినాయక మండపంలో ఈటెల రాజేందర్ ప్రత్యేక పూజలు

**కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 7(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వినాయక చవితి సందర్భంగా బీజేపీ కార్యాలయం వద్ద శ్రీ వినాయక భక్త బృందం వారు ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటేస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు మల్కాజ్ గిరి నియోజకవర్గ లోకసభ సభ్యుడు ఈటెల రాజేందర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సి. హెచ్. హనుమంత రావు, వడ్డేపల్లి రాజేశ్వర రావు, మాధవరం కాంతా రావు, కమిటీ చైర్మన్ నాయినేని సూర్య ప్రకాష్ రావు, సూర్య రావు , యంజాల పద్మయ్య , ఇతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్07:** వినాయక చవితి పర్వదినం సందర్భంగా శనివారం రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు ల నిర్వహించుకున్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, స్వామివారి దర్శనం అనంతరం కల్యాణ మండపంలో ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఆలయంలో నెలకొల్పినటువంటి వినాయకుడిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్ వేదోక్త ఆశీర్వచనం చేసినారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్, నాయకులు కూరగాయల కొమురయ్య చిలుక రమేష్ కనికరపు రాకేష్, ముప్పిడి శ్రీనివాస్, సూగురి నాగభూషణం, తోట లహరి పుల్కం రాజు, కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, అప్పనపల్లి నరేష్, గుర్రం తిరుపతి, నాయకులు ఉన్నారు.

## సీజన్స్ హాస్పిటల్‌లో వినాయక చవితి వేడుకలు



**అంబర్ పేట:- సెప్టెంబర్ 07బీ(వాయిస్ టూ డే):** బాగ్ అంబర్ పేటలోని వైభవ్ నగర్‌లో గల సీజన్స్ హాస్పిటల్ లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. హాస్పిటల్ ఆవరణలో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహానికి హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ దేవేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏడాది ప్రజలందరినీ వినాయకుడు సుఖసంతోషాలతో చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పూజలో హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసం సమీపాన అభిమానులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వీఆర్సీ యూత్ మెంబర్స్ కృష్ణ, నవీన్, సాత్విక్,శ్రీను,రాజు తదితరుల ఆధ్వర్యంలో ఈ గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీ రవిచంద్ర తన కుమారుడు-కోడలు నిఖిల్ చంద్ర-అనీల, మను మరాలు సహస్రికలతో కలిసి గణనాథుడికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు పూజారి శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.



## హైదరాబాద్‌లో రోజూ శ్రీవారి లడ్డూ విక్రయాలు

**హైదరాబాద్:** నగరంలోని శ్రీవారి భక్తులకు తితిదే శుభవార్త చెప్పింది. ఇది వరకు హైదరాబాద్ హిమాయత్‌నగర్ లిబర్టీ, జూబ్లిహిల్స్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానాల్లో శనివారం, ఆదివారాల్లో మాత్రమే శ్రీవారి లడ్డూ విక్రయించేవారు. ఈ లడ్డూ ప్రసాదం ఇకపై రోజూ అందుబాటులో ఉంటుందని తితిదే ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, ఎన్.నిరంజన్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీవారి లడ్డూ జారీలో తితిదే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని భక్తులకు పవిత్రమైన శ్రీనివాసుడి లడ్డూ ప్రసాదం (రూ.50కి ఒక లడ్డూ) రోజూ అందజేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హిమాయత్‌నగర్ లిబర్టీ, జూబ్లిహిల్స్ ఆలయాల్లో అందుబాటులో ఉంటాయన్నారు.



## మట్టి గణపతిని పూజించండి. పర్యావరణాన్ని కాపాడండి.: జై గణేష భక్తి సమితి

**అంబర్ పేట:** సెప్టెంబర్ 07బీ( వాయిస్ టూ డే): జై గణేశ భక్త సమితి తెలంగాణలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాఫ్ట్వేర్ ఉద్యోగి అంగిని బాలరాజ్ ఆధ్వర్యంలోలి బాగ్ అంబర్పేట్, శివం రోడ్ లో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ చేసారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై గణేష్ భక్తి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జైన్ కుమార్ విశ్వకర్మ, అనిల్, ప్రేమ్, మురళి, అరవింద్ జై గణేశ భక్తి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగని బాలరాజు మాట్లాడుతూ జై గణేష్ భక్తి సమితి నుండి ఉచిత మట్టి వినాయకులను పంచడం అలాగే జై గణేష్ నామాలు రాయించడం ఎవరైనా మండపాలలో మట్టి వినాయకులు పెట్టడం పెట్టిన వారికి సత్కరించడం ఈ సంవత్సరము భక్తి సేవ చేస్తున్న వారికి అవార్డు కార్యక్రమాన్ని కూడా చేస్తానని తెలియజేశారు అలాగే జై గణేష భక్తి సమితి తనకి అవకాశం ఇచ్చినందుకు సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## గణనాథుని తొలి పూజ నిర్వహించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే):** రహమత్ నగర్ డివిజన్లో సీఎన్ రెడ్డి కార్పొరేటర్ కార్యలయం లో కొలువుదిరిన మట్టి వినాయకుడు... గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొలి పూజ నిర్వ హించిన మహమ్మద్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలు, మతాలకు అతీ తంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహిం చుకోవడం భిన్నత్వంలో ఏక త్వానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరు లు పాల్గొన్నారు..

## మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



**కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 7(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో ఎంకెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినాయకుల ప్రతిమలను స్థానిక ప్రజలకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో దారం సతీష్ గుప్తా, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్తా, అంబటి సునీల్ కుమార్ , దేవులపల్లి కృష్ణ మూర్తి, సుజాత గౌడ్, డివిజన్ నాయకులు ఎలిజాల యాదగిరి, మహమ్మద్ బాబా, నర్రా దేవేందర్ రెడ్డి, సింగజోగి రామేశ్వర్, ముత్యాల మురళీధర్, వెంకట చారి, మల్లిగారి భారతి స్థానికులు శివశంకర్ గుప్తా, రవీందర్, మధు, అభిలాష్, వినయ్, రవీందర్ రెడ్డి, పల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## మాధవరం కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు..చిన్నారుల గణేష్ మండపం



**కూకట్ పల్లి : సెప్టెంబర్ 7(వాయిస్ టుడే):** వినాయక చవితి అంటేనే పిల్లల పండుగ. గణేషుడు నిజంగా పిల్లల దేవుడే. అందుకే ఆయనంటే ఇష్టపడని చిన్నారులు ఉండరు. పిల్లలు చిన్న నాటి నుండే గణపతి కి మొక్కుతారు. ఇక హైదరాబాద్ కూకట్ పల్లి లోనీ మాధవరం నగర్ కాలనీలో చిన్న పిల్లలు మొదటి సారిగా వినాయకుడుని పెట్టుకొన్నారు. చిన్నారులు చవితి పండగకు ముందుకు వచ్చి తల్లి తండ్రుల సహాయంతో చిన్న పందిరి వేసుకొని చిన్న వినాయక ప్రతిమ పెట్టుకొన్నారు. చిన్న బడ్జెట్ అవడంతో పూజారి లేకుండానే యూట్యూబ్ లో పూజ విధానం తో పూజ చేసారు. భక్తి శ్రద్ధలతో ఐదు రోజుల పాటు ప్రతిమకు పూజలు చేసి నిమజ్జనం చేయనున్నారు.

## మట్టి వినాయకులను ప్రజలకు అందించిన భూక్య మోతిలాల్ నాయక్



**వరంగల్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 7:** వరంగల్ కాశిబుగ్గ నివాసి కాంగ్రెస్ నాయకుడు మోతిలాల్ నాయక్ ఏదో ఒకటి సామాజిక సేవ చేయాలని తపన పడేవారు వినాయక చవితి సందర్భంగా శనివారం నాడు మట్టి వినాయకులను పూజా సామాగ్రిని కాశిబుగ్గ ప్రజలకు ఉచితంగా అందించారు ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం నివారణ కోసం మట్టి వినాయకులను ప్రజల కు అందించడం జరిగిందని అందరూ కూడా మట్టి వినాయకులనే పూజించాలని పర్యావరణ కాలుష్యానికి కట్టుబడి ఉండాలని ప్రజలను కోరారు ఈ వినాయక చవితి విఘ్నమహారాజు ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మోతిలాల్ నాయక్ తో పాటు పలువురు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రాజన్న ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

- శృంగేరి పీఠాధిపతి సూచనలు, సలహా మేరకు ముందుకు వెళ్తాం
- భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి,ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తాం
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయ విస్తరణ పనులు
- ఆలయ విస్తరణ నమూనా అనుమతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో త్వరలోనే శృంగేరి పీఠం సందర్శన
- ఆలయ పరిసరాల్లో నిర్మాణాల పై గతంలో ఇచ్చిన GO నెంబరు 149 రద్దు పై చర్చా
- సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా:** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నమూనాలను పరిశీలించి,ఆలయ అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ అధికారులతో కలిసి శనివారం ఆలయ ఈఓ గెస్ట్ హౌస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ ఆలయం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆహ్లాదకర వాతావరణం కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులను శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు చేపట్టి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. గతంలో శృంగేరి పీఠన్ని సందర్శించినపుడు ఆలయ విస్తరణ నమూనాతో రావాలని వారు తెలిపారని విప్ గుర్తు చేశారు.ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 50 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణపై ప్రత్యేక దృష్టి సరించారని తెలిపారు.. ఈ క్రమంలో త్వరలో శృంగేరి పీఠన్ని సందర్శించి ఆలయ విస్తరణ పై నమూనాలను శృంగేరి పీఠాధిపతి ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామివారిని కలిసి వారి సూచనలు సలహాల ప్రకారం ఆగమ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపడుతామని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఆలయాన్ని విస్తరిస్తామని తెలిపారు..

### జీవో నంబర్ 149 రద్దు పై చర్చా

గత ప్రభుత్వ హయంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో నూతనంగా 1000 మీటర్ల (కిలో మీటర్ ) పరిధిలో చేపట్టబోయి నిర్మాణాలపై ఇచ్చిన జీవో నెంబర్ 149 రద్దు పై చర్చించారు.. ఈ జివో వలన పట్టణంలో ఆలయం పరిసరాల్లో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు.. జీవో నంబర్ 149 రద్దుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.. వేములవాడ పట్టణంతో పాటు ఆలయ అభివృద్ధి పై ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు... వారి వెంట డి ఈ రఘునందన్, ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్ ,జి రమేష్ బాబు,ఇంచార్జ్ స్థానాచార్య శ్రీ ఎన్ ఉమేష్, ప్రధాన అర్చకులు శ్రీ ఈ సురేష్, ఉప ప్రధానార్చకులు సి హెచ్ శరత్ ,ఏఈ రామ్ కిషన్ రావు, ఎడ్ల శివ సాయి, వంశీ మోహన్ తదిరులు ఉన్నారు...

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జమ్మికుంటలో మట్టి వినాయకుడు ప్రతిష్ట

**జమ్మికుంట సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే):** గణపతి నవ రాత్రులు ఉత్సవాల్లో భాగంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పర్యావరణ -పరిరక్షణ పై విద్యా ర్థులకు అవగాహన కల్పించాలనె ధ్యేయముగా పనిచేస్తున్న సమస్త శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలా సంస్కృతి సంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, అనుకూలంగా నడుస్తున్న ఏకైక సంస్థ ఈ గణపతి నవరాత్రులలో భాగంగా మట్టి గణపతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేల్ల రాజమౌళి, సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి ,ఆకుల రాజేందర్, ప్రబంధ కారిని అధ్యక్ష కార్యదర్శులు శ్రీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, గర్రెపల్లి నిరూపమా, ప్రధానాచారి గుడికందుల సుదర్శన్, మరియు విగ్రదాతలు



అఖిలాండన్ -రాజేందర్ దంపతులు మరియు ఆచార్యులు , పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

### యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదు - హుజూరాబాద్ ఏ సి పి శ్రీనివాస్

**హుజూరాబాద్ సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే):** పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి సుమారు 20 కిలోల గంజాయి పట్టుకున్నట్టు ఏసిపి శ్రీనివాస్ జి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి నిర్మూలనలో భాగంగా కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు పోలీసులు గంజాయి పట్టుకోవడంలో ఆపరేషన్ నిర్వహించారన్నారు. వరంగల్ నుంచి హుజురాబాద్ కి గంజాయిని తీసుకొస్తున్న ఇద్దరు యువకుల్ని పక్కా సమాచారం మేరకు హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై యునస్ మహమ్మద్ అలీలు తన సిబ్బందితో కలిసి గంజాయి తరలిస్తున్న యువకులను అదుపులోకి తీసుకొని విచారించగా వీరి వద్ద నుంచి సుమారు 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దాని విలువ సుమారు నాలుగు నుంచి ఐదు లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఒరిస్సా రాష్ట్రంలోని మల్కంగిరి జిల్లా వాసులైన అర్జున్ తనుగుల, సుభాష్ సీసా,పక్కపక్క గ్రామస్తులైన వీరిద్దరూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి కాలిగా ఉండేవారని అన్నారు.గత ఐదు,ఆరు సంవత్సరాల నుంచి అక్కడ ప్రాంతంలో భూములలో గంజాయి పండిస్తూ మొదట అక్కడే దళారీలకు విక్రయించేవారని అన్నారు.అక్కడ అమ్మితే కిలోకి కేవలం 2000 రూపాయలు మాత్రమే వస్తున్నాయని ఆలోచించి, తామే స్వయంగా అమ్మితే కిలోకు 20 వేల వరకు డబ్బులు వస్తాయని ఆలోచనతో గంజాయి అమ్మడం



మొదలుపెట్టారని తెలిసిందన్నారు. డబ్బులు తక్కువ వస్తున్నాయని ఆలోచించి అధిక డబ్బులకు విక్రయించాలని ఉద్దేశంతో ఒరిస్సా నుంచి విశాఖపట్నం మీదుగా హుజురాబాద్ చేరుకున్నారని అన్నారు. ఇక్కడ కళాశాలలు ఎక్కువ ఉండడంతో విక్రయిస్తే అధిక మొత్తం వస్తుందని ఆలోచనతో వచ్చారని విచారణలో తేలిందని అన్నారు. గత రెండు నెలల క్రితమే హుజురాబాద్లో సుమారు 60 మంది యువకులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఇందులో చాలామంది యువకులే ఉన్నారని అన్నారు.యువకుల పట్ల తల్లిదండ్రులతోపాటు కాలేజీ యాజమాన్యం కూడా దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు.గంజాయి మత్తులో యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయిని పట్టుకున్న సీఐ తిరుమల గౌడ్, ఎస్సై యూనస్ మహమ్మద్ అలీ తోపాటు పోలీస్ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డా. మురళీధర్

**దంతాలపల్లి సెప్టెంబర్07(వాయిస్ టుడే)**-ప్రస్తుతం కురుస్తున్న, కురిసిన వర్షాల వలన పరిసరాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం రోజున దంతాలపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మురళీధర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందనిఈ కార్యక్రమం లో 97 మంది నీ స్క్రీనింగ్ చేసి ఇందులో జ్వర బాధితులకు రక్త నమూనాలు సేకరించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు తగిన విధంగా ఆరోగ్య సూచనలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ బి.చైతన్య.ఎంపిడివో వివేక్,ఎంపీఓ



పాషా, హెల్త్ సూపర్వైజర్- మంగమ్మ ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసు, ఏ ఎన్ ఎం కలావతి మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని సీతంపేట పల్లె దావకాన

### 20 లక్షల ఖర్చుతో నిర్మించిన ఈ భవనం శిథిలావస్థలోకి పోవడం చాలా బాధాకరం- మాజీ సర్పంచ్ ఇంజం వెంకటస్వామి



**ఇల్లందకుంట సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే):** మండల కేంద్రం లోని సీతపేట గ్రామంలో నిరుపయోగంగా మారిన పల్లె దవాఖాన. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో పేద ప్రజల ఆరోగ్య సేవల కోసం మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ రుర్బన్ మిషన్ స్కీమ్ లో బాగంగా 20 లక్షల రూపాయలు ఈ నిర్మాణం కోసం అందచేయడం జరిగింది. 20 లక్షలు ఖర్చుచేసి అందరికీ అందుబాటులో ఉంటుందని ఒక మంచి ఆలోచనతో ఈ దావకానాను ఏర్పాటు చేశారు. అన్ని పనులు పూర్తయిపోయిన కూడా ఇంకా ప్రారంభించకపోవడం అధికారులు దీనిని పట్టించుకోకపోవడం ఈ ఊరిలో ఇదొక వింతగా ఉందని ప్రజలు అనుకుంటున్నారు. ఈ లక్షలు ఖర్చుచేసి నిర్మించిన ఈ పల్లె దావకాన భవనాన్ని వెంటనే ప్రారంభించి సీతంపేట ప్రజలకు వైద్యం అందేలా చూడగలరని సీతంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇంజం వెంకట స్వామి అధికారులను కోరుతున్నారు. లేనియెడల నిరాహార దీక్ష కైనా సిద్ధంగా ఉన్నానని ఆయన అధికారులకు డిమాండ్ చేసారు.

## బోయినపల్లి మండలంలో వినాయక చవితి వేడుకలు

### సర్వాంగ సుందరంగా అలంకరించిన మంటపాల్లో కొలువుదీరిన గణనాథుడు



**వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 7:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండలంలోని గ్రామ గ్రామాన ఆలయాల వద్ద,గ్రామ కూడలిల వద్ద, ఆలయ కమిటీ, కుల సంఘాల, యూత్ ,ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేసి విఘ్నేశ్వరుని డప్పు చప్పులతో మంగళ హారతులతో భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువచ్చి మండపాలపై వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య గణనాథున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు గణనాథుడు పూజలు అందుకోనున్నాడు.శివాలయం లో ఏర్పాటు చేసిన గణనాథుని గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గణపతి మాల ధారణ ధరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ మంటపాల్లో కొలువు దీరిన గణనాథున్ని భక్తులు దర్శించుకుంటున్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రతి ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలి.**

**సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పల్లే వెంకటరెడ్డి.**



**వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి.** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం కేంద్రంలో గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పల్లే వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు మండలంలో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను రైతు సంఘం, సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి, మాట్లాడుతూ అకాలంగా కురిసినటువంటి భారీ వర్షాలకు మండలంలో సాగుచేసినటువంటి పత్తి, మిరప, వరి పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి .రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటలను గుర్తించి, వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి, ప్రతి ఎకరాకు సుమారు ఇప్పటి వరకు రైతులు అరవై, డెబ్బై వేలు రుపాయలు పెట్టుబడులు పెట్టారని, ప్రభుత్వం కనీసం యాభై వేల రూపాయల నష్టపరిహారం తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వట్టెపు సైదులు, హుజూర్నగర్ మండల కార్యదర్శి హుస్సేన్, చింతలపాలెం మండల ప్రధాన కార్యదర్శి కందుల సుందర మౌలేస్వరరెడ్డి, సిఐటియూ జిల్లా ఉపాధక్షుడు శ్రీను, జిల్లా నాయకులు వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ వై మోహన్ రెడ్డి, మునగ వీరబాబు, కే శ్రీను, సిహెచ్చు పూర్ణచంద్రరావు, జంగల్ మీయ, అజీమ్ రహమాన్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులు ..



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి):** విజయవాడ వరద బాధితులకు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి నిత్యవసర వస్తువులను శనివారం పంపించారు. రాజమహేంద్రవరం నుంచి బయలుదేరిన వాహనం లో ఒక్కొక్కటి 2000 రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువుల కిట్లను వెయ్యి కుటుంబాలకు ఎంపీ పంపారు. ఈమె రకు రాజమండ్రి నుండి ఏర్పాటు చేసిన నిత్యావసర వస్తువుల కిట్ల వాహ నాన్ని ఎంపీ కార్యాలయం దగ్గర జిల్లా బిజెపి అధ్యక్షులు బొమ్ముల దత్తు, సీనియర్ నాయకులు కంటిపూడి సర్వారాయుడు తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రేలంగి శ్రీదేవి, యెనుముల రంగారావు , క్షత్రియ బాల సుబ్రహ్మణ్య సింగ్ ,అడబాల రామకృష్ణ ,వీరా వీరాంజ నేయులు, ఆకుల శ్రీధర్, గంగిన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**ముదిగొండ మండలం సెప్టెంబర్ 7 వాయిస్ టుడే:** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ముదిగొండ మండలంలో శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను శనివారం ఘనంగా ప్రారంభించారు. మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి మండపంలో ఉత్సవ కమిటీల సభ్యులు గణనాథుడిని ప్రతిష్టించారు. పలు మండపాలలో భక్తులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు గణనాథుడికి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఏ వాడలో చూసిన గణనాథుడి మండపాలతో కళకళలాడుతున్నాయి. ముదిగొండ మండల వ్యాప్తంగా వాడవాడలా ఏర్పాటుచేసిన మండపాల్లో వివిధ ప్రత్యేక ఆకృతుల్లో ఉన్న గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన మండపాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలి రోజు పూజా కార్యక్రమాల్లో పలు మండపాల్లో యువత, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు గణనాథుడికి పూజలు నిర్వహించారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణంలోని 12వ వార్డులోని గణనాథుని వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు. అనంతరం యదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో నెలకొల్పిన మట్టి గణపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,మండల నాయకులు, పట్టణ నాయకులు,కార్యాలయ సిబ్బంది,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంట భూములను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు

**అధిక వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించడానికి పలు సూచనలు తెలియజేసిన - మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ చంద్ర**





**ముదిగొండ మండలం సెప్టెంబర్ 7 వాయిస్ టుడే:** శనివారం ముదిగొండ మండలంలోని అమ్మపేట పంద్రేగుపల్లి మరియు వల్లాపురం,ముదిగొండ తదితర గ్రామాలలో మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర అధిక వర్షాల ద్వారా పంట నష్టం అయినటువంటి వరి,పత్తి,కొన్ని రకాల పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఎవరిని వదలకుండా ప్రతి పొలం పరిశీలించి రాయాలని ఏఈఓలకు సూచించారు .అధిక వర్షాలు ద్వారా కలిగే నష్టాన్ని నివారించడానికి ప్రత్తిలో తీసుకోవలసినటువంటి యాజమాన్య చర్యలను రైతులకు ఏడిఏ వివరించారు .రైతులు ప్రత్తిలో మురుగునీరు తీసివేసి ఎకరానికి 20 నుంచి 25 కేజీలు యూరియా మరియు 10 కేజీలు పొటాష్ ఎరువులను వేయాలని సూచించారు. మరియు 19:19:19 లేదా 14: 0: 35 లను లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తో పాటు వ్యవసాయ అధికారి సరిత, ఏఈఓ లు ఇందు, భవాని, పవన్ కళ్యాణ్,మౌనిక మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర దానం చెయ్యండి ఇద్దరికీ చూపు ప్రసాదించండి

**ప్రజా సైన్స్ వేదిక నెల్లూరు పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్..**

**నెల్లూరు, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే):** జాతీయ నేత్రదానం పక్షోత్సవాలను పురస్కరించుకొని ప్రజా సైన్స్ వేదిక నెల్లూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా నేత్రదానం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేదిక నెల్లూరు పట్టణ అధ్యక్షుడు, సైన్స్ ఉపాధ్యాయుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు ఈ పక్షోత్సవాలు జరుపుకుంటారని అన్నారు. ఈ పక్షోత్సవాలు నేత్రదానం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం మరియు దాని చుట్టూ ఉన్న అపోహలను తొలగించడం లక్ష్యంగా ఇవి జరుగుతాయి అని సతీష్ కుమార్ వెల్లడించారు. 1985 నుంచి ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. భారతదేశంలో, 4.6 మిలియన్ ప్రజలు శుక్లాల వల్ల అంధత్వంతో బాధపడుతున్నారని అంచనా. వీరికి శుక్ల మార్పిడి శ్రచికిత్స ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. కార్నియల్ మార్పిడి 90% కంటే ఎక్కువ విజయవంతంగా జరిగాయి తెలిపారు. ఇది శు క్లాలవల్ల వచ్చే అంధత్వాన్ని పునరుద్ధరించడానికి సహాయపడుతుంది అని అన్నారు. మరణం తర్వాత 4-6 గంటల లోపల కళ్లను తప్పనిసరిగా తొలగించాలి.కళ్ళు నమోదిత వైద్యుని ద్వారా మాత్రమే తొలగించాలి అని సూచించారు. నేత్రనిధి జట్టు లేదా ఆస్పత్రి సిబ్బంది మరణించిన వారి ఇంటికి కళ్ళు తొలగించటానికి వెళతారు.కన్ను తొలగింపు ప్రక్రియ 20-30 నిమిషాలు మాత్రమే తీసుకుంటుంది కనుక అంత్యక్రియలు ఆలస్యం కావు అని అన్నారు. అంటు వ్యాధులు లేవనడానికి కొంచెం రక్తం పరీక్షకోసం తీస్తారు.కంటిని తొలగించటం వల్ల ముఖం కురూపి కాదు. దాత మరియు గ్రహీత ఇద్దరి గుర్తింపును రహస్యంగా ఉంచుతారు అని తెలిపారు. కంటి దాతలు ఏ వయస్సు లేదా సెక్స్ వారైనా కావచ్చు. అంటు వ్యాధులు లేకుండా అధిక రక్తపోటు, ఆస్మా రోగులు మరియు, మధుమేహం, కళ్లద్దాలు వాడేవారు కళ్ళు దానం చేయవచ్చు అని అన్నారు. ఎయిడ్స్, హెపటైటిస్ బి, సి, రాబీస్, సెప్టిసేమయా, తీవ్రమైన లుకేమియా (బ్లడ్ కేన్సర్), ధనుర్వాతం, కలరా, మరియు మెనింజైటిస్ మరియు మెదడువాపు వంటి అంటు వ్యాధులు ఉన్న వ్యక్తులు నేత్ర దానం చేయకూడదని సతీష్ కుమార్ సూచించారు.

## చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన అసెంబ్లీ ఇంచార్జీ భారత్

అందరూ సంతోషంగా పండగ జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి విఘ్నేశ్వరుడైన అనుగ్రహం పొందాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను......మీ భీమ్ భరత్ ...



చేవెళ్ల..సెప్టెంబర్ 7(వాయిస్ టుడే) నవాబ్ పేట మండలం చించాల్ పెట్ గ్రామంలో ఇటీవల శ్రీ వినాయక మండపం ను భీమ్ భరత్ ఆధ్వర్యం లో చించల్పేట్ ప్రజలు పునర్నిర్మించారు. ఇక్కడ ఈ మండపలో విఘ్నేశ్వర స్వామి వారిని ప్రతిష్ఠ మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేసి వినాయక మండపాన్ని పున ప్రారంభించిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.... వీరితో పాటు నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య , యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ గణపురం ప్రసా ద్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ , సెక్రటరీ ఉపేందర్ రెడ్డి , శివ ప్రసాద్, ఆ గ్రామ అధ్యక్షులు పాండు రంగా రెడ్డి, చైర్మన్లు మాజీ సర్పంచ్లు సీనియర్ నాయ కులు యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, శబరి, యాదగిరి , మహిళా నాయకురాలు , సీనియర్ నాయకులు కార్యకర్తలు మండపం నిర్వాహకులు పాల్గొన్నారు .....

## మట్టి గణపతులను పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుతాం

**మట్టి గణపతులను పంపిణీ చేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్.. మట్టి విగ్రహాలతోనే పర్యావరణానికి మేలు**



**వరంగల్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 7:** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ చౌరస్తా లో శనివారం రోజు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గోడిశాల సూరజ్ గౌడ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణి చేసిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణన్ని పరిరక్షించుకుందాం అని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని అన్నారు. ఆధ్యాత్మికతను పాటిస్తూనే సంప్రదాయ పద్ధతిలో మట్టితో తయారు చేసిన విగ్రహాలను మండపాళ్లలో ప్రతిష్ఠించాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీకి ఉపయోగించే మిశ్రమంలో క్యాల్షియం, సల్ఫేట్, ఎనామిల్ రంగులతో సీసం వంటి విషపదార్థాలు ఉంటాయన్నారు. వీటిని విగ్రహాల తయారీలో ఉపయోగించడం, వాటితో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల అనేక వ్యాధులు వస్తాయన్నారు. చెరువులు, సరస్సులు, నదులు, జలవనరులను, వ్యర్థ పదా ర్థాల వినియోగం తగ్గించడంతోనే ప్రకృతికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, మాచర్ల దీన్ దయాల్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, మరియు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అనుబంధ ఆలయం అయిన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, వేదపండితులు మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, వినాయక వ్రతం, మహా నివేదన హారతి, మంత్రపుష్పం వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ఈఓ భాస్కరరావు ప్రత్యేక పూజలు చేశారు.

## శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ దివ్యసన్నిధిలో



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే)** ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం పట్టణ ఇలవేల్పుదేవత,ఉత్తరాన కొలువైయున్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దివ్యసన్నిధిలో వినాయక చవితి పురస్కరించుకుని, అమ్మ వారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వర సిద్ధి వినాయక స్వామి కి పూజా కార్యక్రమాలు వేదోక్తంగా, శాస్త్రోక్తంగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) సారధ్యంలోని ఆలయకమిటీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రతీ సంవత్సరం భాద్రపద శుద్ధ చవితినాడు శ్రీ వినాయక స్వామి వారికి భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు సాయంసంధ్య హారతి పూజలు మరియు శ్రీ లక్ష్మీ గణపతి హెూమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు పాల్గొని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని ఏర్పాట్లు చేసి ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు.

## కోడిపందాల స్థావరంపై దాడి.. 9 మంది అరెస్ట్



**ఏలూరు, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే):** ఏలూరు మండలం చోదిమెల్ల గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఏలూరు ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏలూరు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్ మరియు వారి సిబ్బందితో కలిసి ఈ దాడులు చేశారు. ఈ సందర్భంగా కోడిపందాలు ఆడుతున్న 9 మందిని అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు కోడి పుంజులను ఎనిమిది వేల ఒక వంద రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లుగా ఏలూరు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.




# మట్టి విగ్రహాలను పంపిణి చేసిన రామకోటి రామరాజు

**వాయిస్ టుడే సెప్టెంబర్ 7 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** వినాయక చవితి సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో భక్తులకు మట్టి విగ్రహాల పై అవగాహన కల్పించి పర్యావరణం పరిరక్షించే బాధ్యత మనదే అని తెలియజేసి భక్తులకు ఉచితంగా మట్టి గణపతులను అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలనుండి స్వయంగా తయారుచేసి అందజేస్తున్నానన్నారు. భగవంతుని సేవా దొరకడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# మున్నేరుకు పెరుగుతున్న వరద.. ఖమ్మం బయల్దేరిన డిప్యూటీ సీఎం భట్టి



**ఖమ్మం:** ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరు వాగుకు మళ్లీ వరద ప్రవాహం పెరుగుతోంది. మున్నేరువాగు పొంగే అవకాశం ఉండటంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖమ్మం బయలుదేరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతిపై జిల్లా ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష నిర్వహించారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.మరోవైపు మున్నేరువాగు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో భారీగా వర్షాలకు కురుస్తుండటంతో మున్నేరుకు వరద ఉధృతి పెరిగినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వరదల దృష్ట్యా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటోందని, సహాయక శిబిరాలను మళ్లీ తెరవాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహాయక శిబిరాలకు వెళ్లాలని కోరారు. పరిస్థితులు అదుపులోకి వచ్చేంత వరకు సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.



శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భవాని నృత్యాంజలి కళాక్షేత్రం భవాని హైదరాబాద్ బృందం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించబడినది. -వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:

# ప్రతికూల వాతావరణ మార్పులు - అనుగుణ చర్యలు

## ఏనుగుల వీరాంజనేయులు తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు)



ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు, నష్టాలు కొత్తవేమీ కాదు. ఇవి చివరివనీ భావించడం లేదు. ఇటువంటి అన్ని సందర్భాల్లో ఏవో తాత్కాలిక సహాయ చర్యలతో చేతులు కడిగేసుకుంటున్నాం. వీటికి తోడు, పంట కాలంలో బెట్ట పరిస్థితుల దుష్ఫలితాలను కూడా అనుభవిస్తున్నాం. వీటికి గల మూల కారణాలు తెలుసు. కట్టడి చేయగల సాంకేతికాలూ తెలుసు. కానీ, ఈ సమస్యల పరిష్కారానికి సమన్వయ కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడంలో విఫలమౌతున్నాం. సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ దుష్ప్రభావాల తీవ్రత పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. దీని దుష్ప్రభావం దేశమంతా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో, తరతమ భేదాలతో కొనసాగుతోంది. అత్యధికంగా నష్టపోయేది, బాధపడేది పేదలు, అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాలు, ప్రాంతాలు. అభివృద్ధికి మూలమైన వ్యవసాయం సంబంధిత రంగాలు గరిష్టంగా నష్టపోతున్నాయి.

వీటన్నిటికీ మూల కారణం అభివృద్ధి క్రమంలో విచక్షణా రహితంగా వినియోగిస్తున్న ఖనిజ ఇంధనాలు (బొగ్గు, ముడిచమురు, సహజవాయువు), వాటి ఉద్గారాల పరిమాణం, అంతర్జాతీయ యుద్ధాలు, వైషమ్యాలు, అభివృద్ధి కోసం వినియోగిస్తున్న సాంకేతికాలు, విలాసవంతమైన జీవితాన్ని ఆదర్శంగా చూపుతున్న పెట్టుబడిదారీ విధానం. దీని ఫలితం భూగోళ ఉష్ణోగ్రతలు పెరుగుతు న్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్ని సృష్టిస్తున్నా యి. వీటి నియంత్రణ ఏ ఒక్క దేశం చేతిలో లేదు. అన్ని దేశాలు సమిష్టిగా కృషి చేయాలి. కానీ, దీని దుష్ఫలితాలు స్థానికంగా అనుభవిస్తున్నాం. అందువలన, కేంద్ర ప్రభుత్వం అందరి భాగస్వామ్యంతో వాతావరణ మార్పుల ప్రతికూల ఫలితాలను కట్టడి చేసే కార్యక్రమాన్ని అమలు చేయాలి.

వరద నివారణ, బెట్టపరిస్థితుల్లో పంటల రక్షణ కోసం పెద్ద, చిన్న ప్రాజెక్టులను నిర్మించాం, భూగర్భజలాలను వినియోగిస్తున్నాం. ఫలితంగా, వ్యవసాయోత్పత్తుల్లో స్వయం సమృద్ధిని సాధించాం. పరిమితంగా ఎగుమతి చేస్తున్నాం. అయితే, ప్రతికూల వాతావరణ మార్పులు సాధించిన విజయాలను నష్టపరుస్తున్నాయి.

ఎంతో ముందుచూపుతో ప్రతికూల వాతావరణ దుష్ప్రభావాలను ఎదుర్కోవడానికి 10%-%12వ పంచవర్ష ప్రణాళికల కాలంలో సంస్థాగత, వ్యవస్థాగత చర్యల్ని చేపట్టాం. ఆ తర్వాత కాలంలో వ్యవసాయ రంగ రక్షణ కోసం తీసుకున్న అన్ని చర్యలు, ముఖ్యంగా 2014 నుండి తీసుకున్న చర్యలు బలహీన పరుచబడుతున్నాయి. వ్యవసాయ రంగాన్ని కార్పోరేటీకరించే లక్ష్యంతో తీసుకుంటున్న అన్ని చర్యలు ప్రతికూల వాతావరణ మార్పుల దుష్ఫలితాలను పెంచేవిగా ఉంటున్నాయి. ఒక జాతీయ ప్రభుత్వం కట్టడి చేయలేని ప్రతికూల వాతావరణ దుష్ఫలితాలను లాభాల కోసమే పనిచేసే కార్పోరేట్ సంస్థలు చేస్తాయని భావించడం అసంబద్ధం, అవాస్తవం.

మారిన ప్రభుత్వ ఆర్థిక విధానాలు (కొల్లగొట్టే ప్రభావం గల సరళీకరణ, ప్రపంచీకరణ, కార్పోరేటీకరణ విధానాల) సాగు రైతుల్ని తీవ్ర సంక్షోభంలో పడేశాయి. తీర్చలేని రుణ భారంతో దుస్థితిని భరించలేని కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇవి కొనసాగుతున్నాయి. ఈ దుస్థితి నుండి బయటపడడానికి స్వామినాథన్ కమీషన్ సూచించిన విధంగా సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి2కు 50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, ఆ ధరపై రైతులకు హక్కును కల్పించాలని ఆందోళన చేస్తున్నారు. ఒకేసారి తీసుకునే చర్యగా రుణ విముక్తి కల్పించాలనే కోరుతున్నారు. ప్రతికూల వాతావరణ మార్పులు రైతుల దుస్థితిని, రిస్కును మరింతగా పెంచుతున్నాయి. ఇట్టి పరిస్థితుల్లో పాలకులు ప్రతికూల వాతావరణ మార్పుల నుండి రైతుల్ని కాపాడాలి. దేశ ప్రజల ఆహార పోషక భద్రతలను రక్షించేలా పటిష్టమైన కార్యక్రమాలను అమలు చేయాలి. ఇప్పుడు రైతులు ఎదుర్కొంటున్న ఉత్పత్తి, మార్కెట్, ప్రతికూల వాతావరణ మార్పులవల్ల ఎదుర్కొనే ఆదాయ రిస్కులను ఎదుర్కొనేలా పటిష్టమైన భీమాను అమలు చేయాలి.





# ఖైరతాబాద్ మహాగణపతికి సీఎం రేవంత్‌రెడ్డి తొలి పూజలు





**హైదరాబాద్:** ఖైరతాబాద్‌లోని సప్తముఖ మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఇక్కడ గణేశ్ వేడుకలను ప్రారంభించి 70 ఏళ్లు అయిన సందర్భంగా ఈసారి 70 అడుగుల ఎత్తులో వినాయకుడి విగ్రహాన్ని సిద్ధం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వినాయకుడిని దర్శించుకుని తొలి పూజలు నిర్వహించారు. గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఖైరతాబాద్ గణేషుడిని దర్శించుకున్నవారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి తదితరులు ఉన్నారు. మరోవైపు మహాగణపతి వద్ద భారీ బందోబస్తు చేపట్టారు. ఈ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. “దేశంలోనే అత్యంత గొప్పగా ఖైరతాబాద్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ నిర్వహిస్తోంది. 70 ఏళ్లుగా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం. ప్రభుత్వం గణేష్ ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఉత్సవ కమిటీల సమస్యలను తెలుసుకుంది. హైదరాబాద్ నగరంలో లక్షా 40 వేల విగ్రహాలను ఏర్పాటు చేసి పూజిస్తున్నారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించింది. అకాల వర్షాలతో పలు జిల్లాల్లో వరద బీభత్సం సృష్టించింది. అందరి పూజలు, దేవుడి ఆశీస్సులతో వరదల నుంచి బయటపడ్డాం. ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా స్వామివారి ఆశీస్సులు తీసుకున్నా” అని సీఎం తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసభ్యులతో



కలిసి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.